## ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి నాటకోత్సవాలు

రెండు తెలుగు రాష్ట్రాల నుండి కళాకారుల రాక



2 లో..


## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా


-కెసిఆర్ ముందు చూపుతోనే సీతారామ ప్రాజెక్టు నిర్మించారు



2 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 29, జూన్ 2024




5 లో..

లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండకు వెళ్లే రహదారిలో రాత్రి వేళల్లో త్రాగుబోతుల ఆగడాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయంటూ మహిళలు ఆరోపిస్తున్నారు ..మండలంలో ప్రశాంతినగర్ నగర్ నుండి లక్ష్మీదేవిపల్లి వరకు పాఠశాలలు ,కళాశాలలు ఉన్నాయి . ఇక్కడ చదువుకునేందుకు చుట్టుపక్కల పంచాయితీల నుండి అనేకమంది విద్యార్థి, విద్యార్థినిలు వస్తుంటారు .అదేవిధంగా హమాలీ కాలనీ ,చాతకొండ ,సాటివారిగూడెం ,ఎర్రగుంట వరకు చాలామంది మహిళలు ఎంజి లో తమ పనులను ముగించుకుని రాత్రి వేళల్లో వెళ్లవలిసి ఉంటుంది

## విద్యతోనే ఉన్నత స్థానం

-ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండ చదువాలి
-విద్యార్థులు అత్యున్నతమైన మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తు ఉంటుంది
-తల్లిదండ్రులకు పేరు తేవాలి
-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



2 లో..

## సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



2 లో..

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని బిజీ కొత్తూరు సమీపంలో గల సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆయనకు మ్యాప్ ద్వారా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వివరించారు.

## స్తంభాద్రి మల్టీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ రేపే గొప్ప ప్రారంభం

8 లో..



# విద్యతోనే ఉన్నత స్థానం



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా చదువుకోవాలని తోటి స్నేహితులైన మంచి స్నేహితులతో స్నేహం చేయాలని, చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేయ్యాలని, భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ తన ఛాంబర్ లో ఇల్లందు మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ధారావత్ రవికుమార్, ఖమ్మం జిల్లాలోని పాలేరులోనీ జవహార్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి, ఐఐటి బాసరలో సీట్ సంపాదించి బీటెక్ చదివి అనంతరం, గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో ఐఐటి బొంబాయిలో సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థి ఎంటెక్ చదవడానికి బొంబాయి వెళుతున్నందున, గిరిజన సంక్షేమ శాఖ తరపున ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంటెక్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన అతనికి సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సమక్షంలో ల్యాప్టాప్‌ను అందించారు. పైచదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకు సాధించి బొంబాయి ఐఐటీలో సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, విద్యార్థికి అభినందిస్తూ భవిష్యత్తులో తాను అనుకున్నది తప్పకుండ సాధించాలని ఆశీర్వదిస్తూ ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి పై చదువులు చదవాలని ఆయన కోరారు. తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు) కొత్తగూడెంలో మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రవలిక సి ఎ టీ –ఎంబీఏ, కోర్సులో 66. 44% సాధించి కలకత్తాలో సీటు సంపాదించినందుకు ల్యాప్టాప్ బహుకరిస్తానని, గతంలో పనిచేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ హామీ ఇచ్చినందున ఆ విద్యార్థినికి కొరియర్ ద్వారా ల్యాప్టాప్ అందించడం జరిగిందని,ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ప్రాజెక్టు అధికారి ప్రిన్సిపాల్, అధ్యాపకులకు మేల్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రావెల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, విద్యార్థి తండ్రి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి నాటకోత్సవాలు



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం, పట్టణ పాల్వంచ పుర ప్రముఖుల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ హైద్రాబాద్ సౌజన్యంతో జాతీయస్థాయి నాటకోత్సవాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శుక్రవారం స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో కొత్వాల మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను, ప్రాచీన కళల ద్వారా కాపాడుకుంటూ భావితరాలకు

## సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ఈ పంపు ద్వారా 1500 క్యూసెక్కుల నీరు వస్తుందని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 4 పంపుల ద్వారా 104 కిలోమీటర్లు నీరు పంపుటకు ప్రధాన కాలువ సిద్ధంగా ఉందని, ఆగస్టు మాసంలో నీరు విడుదల చేయుటకు అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ కాలువకు ఏన్కూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయబడుతుందని తెలిపారు . తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా నీటి లభ్యత కల్పించబడును.ఈ విధంగా రాబోయే మూడు సంవత్సరాలలో విడతల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో 6.74 లక్షల ఎకరాలకు నీరు అందించబడునని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి సూపరిండెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు పలాలు దక్కాలని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందనీ అందులో భాగంగా ప్రధానంగా సీతారామ ప్రాజెక్టుకి అంకుర్ప ర్పణ చేసామని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం ఆయన సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ సమీపంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రేగ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని భద్రాచలం శ్రీ రాముడు ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టుగా కెసిఆర్ నామకరణం చేశారని ఆయన అన్నారు. 90 శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఆర్భాటంగా వచ్చి ట్రైల్ రన్ వేశారు. అసలు ప్రాజెక్టు కట్టింది పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం మండలం లోనే అటువంటిది అశ్వాపురం మండలం కానీ నియోజకవర్గంలో గాని రైతులకు ఒక చుక్క నీరు ఇవ్వకుండా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట కొత్తగూడెం, ఇల్లందు, తదితరు నియోజకవర్గం రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సొంత నియోజకవర్గమైన మధిరకు మరో మంత్రి పొంగిలేటి నియోజకవర్గమైన పాలేరు రిజర్వాయర్ కి తరలిస్తున్నారన్నారు. మిగులు పనులు పూర్తి చేసి వరకు బి ఆర్ ఎస్ కార్యకర్తలు ముందుండి ప్రాజెక్టు పనులో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. అశ్వాపురం మండలానికి నీళ్లు ఇవ్వకుండా ప్రారంభిస్తే తాము అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.తక్షణమే మారెళ్ళ పాడు ట్యాంకును పూర్తి చేయాలని ఈ జిల్లా ప్రజలకు ప్రతి ఎకరాకు మీరు అందించిన తర్వాతే పక్క జిల్లాకు నీరు తీసుకెళ్లాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రేగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ తో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, పోశం నరసింహారావు మాజీ ఎంపీపీ కోల్లు మల్లారెడ్డి, వట్టం రాంబాబు, కోడి అమరేందర్, కందుల కృష్ణార్జున రావు, సూది రెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే పాటించండి...

**-పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి..**

**- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..**

**-వైద్యశాలను సందర్శించిన డిఎంహెచ్ఓ- భాస్కర్ నాయక్..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రైడే పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ సూచించారు. శుక్రవారం ఎర్రగుంట పిహెచ్సి పరిధిలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి నిల్వ ఉన్న నీటిని పూర్తిగా తొలగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, దోమల పెరుగుదల వలన వ్యాప్తి చెందే వ్యాధులను వివరించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆయన ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు గ్రామాల్లో ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఇంటి పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటి పరిసరాల్లో అధికంగా నీటి నిలువలు ఉంటే పంచాయతీ సిబ్బందికి తెలియపరచాలని సూచించారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో పీహెచ్సీ వైద్యాధికారి కే ప్రియాంక, వైద్య సిబ్బంది పూలమ్మ, ఎస్తర్ రాణి, భవాని, రామదాస్, నాగజ్యోతి, లక్ష్మి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్మో త్రాగుబోతులు

అందరూ వెళ్ళటానికి ఒకే దారి ఉండటం వల్ల త్రాగుబోతుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .రాత్రి ఏడూ దాటితే చాలు చాతకొండకు వెళ్లే రహదారిలో ఇరువైపులా బైక్‌ల మీద ,కల్వర్టుల మీద మందు బాటిళ్లను పెట్టుకుని త్రాగుతూ వచ్చిపోయే మహిళలను భ్రయభ్రాంతులకు గురిచేస్తున్నారని,అవసరంలేని మాటలతో కావాలని తమవెంట పడుతున్నారని చెప్తున్నారు .రాత్రి ఏడుగంటలు దాటితే నిర్మానుష్యంగా ఉండే ఈ ప్రాంతంలో త్రాగుబోతులతో భయపడాల్సి వస్తుందంటున్నారు.పోలీసులకు పిర్యాదు చేద్దామంటే అదెక్కడికి దారితీస్తుందోననే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు .రాత్రి ఏడూ దాటితే నిర్మానుష్యంగా ఉండే చాతకొండ రహదారిలో ఈ త్రాగుబోతుల ,ఆకతాయిల నుండి రక్షించాలని పోలీసులను వేడుకుంటున్నారు .అదే విధంగా ఈ దారిలో ఉన్నటువంటి బెల్ట్ షాపులను అరికట్టాలని కోరుతున్నారు .లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఉన్నంతవరకు పోలీస్ పేట్రోలింగ్ ఉండేదని గత సవంత్సర కాలంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ లేకపోవటం వల్లే ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయన్నారు .మహిళలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఇప్పటికైనా లక్ష్మీదేవిపల్లి పోలీసులు తక్షణ చర్యలు తీసుకుని వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు .



# నాసిరకమైన వస్తువులు సరఫరా చేస్తే చర్యలు తప్పవు

**- ఫిర్యాదులు వస్తే ఏజెన్సీల పర్మిషన్ రద్దు...**
**- సరఫరా సరుకుల ను జిసిసి అధికారులు, మేనేజర్లు పరిశీలించాలి...**
**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్...**





భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు 2024-25.. ఏడాది కి నాణ్యతతో కూడిన వంట సరుకులు సీజనల్ బట్టి పండ్లు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వర రాజు, జిసిసి డిఎం, దా వీ దు జిల్లా పర్చేజ్ కమిటీ సభ్యులు, ఏజెన్సీల యజమానుల సమక్షంలో టెండర్ బాక్స్ ఓపెన్ చేసి, ఏజెన్సీల ద్వారా సరఫరా అయ్యే వంట సరుకుల కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో ఐటీడీఏ పీవో పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 19 గురుకుల పాఠశాలలో ,08 ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని ,విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారం అందించడానికి , ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పేరుగాంచిన ఏజెన్సీల ద్వారా ఈ టెండర్ ప్రక్రియ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కోడి గుడ్లు, అరటి పండ్లు, సీజన్ బట్టి దొరికే ఫలాలు, కూరగాయలు, స్కిన్ లెస్ చికెన్, నాణ్యతతో కూడినవి సరఫరా చేయడానికి టెండర్ ప్రక్రియలో 114 మంది ఏజెన్సీ లకు సంబంధించిన వారు టెండర్లు దాఖలు చేశారని, అందరికంటే తక్కువగా కోడ్ చేసిన వారికి ఈ వస్తువుల సరఫరా బాధ్యతను అప్పగించామన్నారు. నాణ్యత కూడిన సరుకులను మాత్రమే సరఫరా చేయాలని ,ఏమాత్రం కల్తీ సరుకులు గనుక సరఫరా చేస్తే విద్యార్థిని ,విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన వస్తువులనే సరఫరా చేయాలని సూచించారు.గురుకుల పాఠశాలల నుండి కానీ, ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుండి కానీ, వస్తువుల సరఫరా విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిసిసి అధికారులు ,మేనేజర్లు, ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న వస్తువులను నాణ్యతగా ఉన్నవి లేనివి గమనించాలని, నాసిరకంగా ఉన్న వస్తువులను పాఠశాలలకు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. అలాగే 20 మంది పిల్లలకు ఒకరు క్యాటరింగ్ మ్యాన్ పవర్ వర్కర్ ని అందుబాటులో ఉంచాలని, స్వీపింగ్ శానిటేషన్ సంబంధించిన ఏజెన్సీ దారులు ప్రతి పాఠశాలలో డైనింగ్ హాల్, డార్మెటరీ, వంటగది, పాఠశాలలోని బాత్రూములు, టాయిలెట్లు, పాఠశాల ఆవరణ సైడ్ కాలువలు తప్పనిసరిగా శుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ పరంగా పనిచేసే సిబ్బంది 60 సంవత్సరాల లోపు వయసు వారు ఉండి ప్రతిరోజూ స్వీపింగ్ ,శానిటేషన్ పరంగా ప్రత్యేక బాధ్యతలు తీసుకొని పనిచేయాలని, సంబంధిత ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని, పాఠశాలలకు, ఏజన్సీదారులు పంపిస్తున్న వర్కర్లు రాకపోతే తమ దృష్టికి తీసుకొని రావాలని, టెండర్ ప్రక్రియలో కోడ్ చేసిన వస్తువులు సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, అరటి పండ్లు సీజన్ ను బట్టి పండ్లు, కూరగాయలు, స్కిన్లెస్ చికెన్ పూర్తిగా పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలని ఆయన అన్నారు. క్యాటరింగ్ మ్యాన్ పవర్ , స్వీపింగ్ శానిటేషన్ కొరకు నియమించబడ్డ సిబ్బందికి తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ఉండాలని , ఏజెన్సీ దారుల నుండి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత ప్రిన్సిపాల్ లు వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం పర్యవేక్షకులు కృష్ణార్జున, ఏవో నరేందర్, మహిళా డిగ్రీ కళాశాల ఏవో ప్రమీల, గురుకులం ,ఈఎంఆర్ స్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, గురుకులం సిబ్బంది వరలక్ష్మి, చంటి, గణేష్, శ్రీనివాస్, లిఖిత్ ఏజెన్సీ దారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధి నివారణ సాధ్యం..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- సికిల్ సెల్ అనీమియా వ్యాధి నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా అవగాహన కార్యక్రమాన్ని అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీ చేసి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి సబ్నా, కార్యదర్శి ఖాదర్ మియా, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల నుండి అటవీ ఉత్పత్తులను సేకరించాలి

**-జిసిసి గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుంది...**
**-అటవీ ఉత్పత్తుల కొనుగోలు నిత్యవసర వస్తువుల అమ్మకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలి...**
**-భద్రాచలం జిసిసి డిఎం దావీద్, జిసిసి మేనేజర్ నరసింహారావు...**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - ఏజెన్సీ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు తమ జీవనోపాధి కోసం అడవులపై ఆధారపడి జీవిస్తూ ఉంటారని, భద్రాచలం డిఎం దావీదు, జిసిసి మేనేజర్ నరసింహారావు అన్నారు. భద్రాచలం లో గిరిజన ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిసిసి డిఎం దావీదు, జిసిసి మేనేజర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులు ఇప్పపువ్వు, చింతపండు, ముష్టి గింజలు, తవసి బంక లాంటి మరెన్నో అటవీ ఉత్పత్తులను ఎంతో కష్టపడి సేకరించి వారికి దగ్గరగా అందుబాటులో ఉన్న జిసిసిలకు అమ్ముకొని వాటిపై వచ్చే పలాసయంతో కుటుంబాలను పోషించుకుంటారని ఆయన అన్నారు. గిరిజనులు అటవీ నుండి సేకరించి తీసుకువచ్చిన ప్రతి వస్తువును జీసీసీల ద్వారా ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు వారినుండి కొనుగోలు చేసి, గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా గిరిజన ప్రాథమిక సహకార సంఘం పనిచేస్తుందని అన్నారు. గిరిజనుల అభివృద్దే ధ్యేయం గా గిరిజన డిపోలు పనిచేయాలని ఆయన సూచించారు. ఏజెన్సీ గిరిజనలు తీసుకొచ్చిన అటవీ ఉత్పత్తుల కొనుగోలు తోపాటు గిరిజనులకు కావలసిన నిత్యావసర వస్తువులపై వారికి అవగాహన కల్పించి అమ్మకములు జరపాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో భద్రాచలం అకౌంటెంట్ బి దీపాలాల్ ,సొసైటీ డైరెక్టర్ నోపా తిరుపతిరావు , తాటిసులోచన తదితరులు పాల్గొన్నారు.




# పోతురాజు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

**-అందించిన అరెం రామయ్య మిత్రబృందం**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన పోతురాజు మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. మల్లయ్య కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆరెం రామయ్య మిత్రబృందం వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించారు. ఆరెం రామయ్య ఆధ్వర్యంలో మిత్రులు మల్లయ్య నివాసానికి వెళ్లి 50 కేజీల బియ్యం, కుటుంబ ఖర్చుల నిమిత్తం కొంత నగదును కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మోదుగు సుగుణారావు, వేల్పుల నరసింహారావు,పోతురాజు నాగరాజు,మోదుగు రామకృష్ణ,మిర్యాల కిరణ్ కుమార్,మందా దేవేందర్,మంద సురేష్,గోలి సిల్వరాజు,మోదుకు గోవర్ధన్, పాత్రికేయులు,మోదుగు ప్రభాకర్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పివినర్సింహారావు

**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- భారతదేశ ఖ్యాతిని ప్రపంచదేశాల్లో సైతం చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పివి నర్సింహారావు అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, భారతరత్న పివి నర్సింహారావు 103 వ జయంతి సందర్భంగా శుక్రవారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారత ప్రధానిగా ఉన్నప్పుడు పివి ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని మలుపుతిప్పారన్నారు. ఆర్థిక సంస్కరణలకు వుత్తం ఇచ్చి, భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికుడు పివి అని, ఆయన తెలంగాణా ముద్దు బిడ్డ కావడం అందరికి గర్వకారణం అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధు, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు (ఏడిఈ), కాపర్తి వెంకటాచారి, ముత్యాల హన్మంతరావు, ఎన్ పి నాయుడు, శనగ రామచందర్ రావు, బాదర్ల జోషి, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఎస్ కే బాషా, అజ్మీరా రమేష్, గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాసరావు, పాకలపాటి రోశయ్య, బాడిశ శంకర్ రావు, పాతూరి రాంమోహన్ రెడ్డి, శ్రీపాద సత్యనారాయణ, పులి సత్యనారాయణ, బానోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు వేలం పాటను నిలిపివేయాలి

**–సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – బొగ్గు వేలం పాట తక్షణమే నిలిపివేయాలని కోరుతూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ నందు ప్ల కార్డులు చేత బోని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ బొగ్గు బావులను వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పుచెప్పాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో పాటు వేలంపాటలు పోటీ పడాలని అనుకోవటం సరైనది కాదని వారు అన్నారు. బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థ ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వారి ప్రయోజనాల కోసమే నిర్ణయాలు తీసుకుంటుందని అందులో భాగంగానే బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు అప్పుచెప్పేందుకు వేలం పాటను నిర్వహించటం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండు ఈ వేలం పాటను వ్యతిరేకిస్తున్నట్లు మేకబోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయని ఈ పద్ధతి సరి కాదని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో దేశంలోని ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతోందని ఇది దారుణమన్నారు. సింగరేణి బొగ్గు బావులను వేలంపాట వేయడం ద్వారా మొత్తం బొగ్గు సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకుంటుందని ఈ ప్రమాదాన్ని దేశ ప్రజలు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, సున్నం గంగా, ఎన్ .లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ .నాగరాజు,జీవనజ్యోతి, జీ లక్ష్మి కాంత్, ఎస్ భూపేంద్ర, శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, రాధా, జి నాగలక్ష్మి, ధనలక్ష్మి, సక్కుబాయి, సిహెచ్ వెంకటరమణ, జానకమ్మ ,పిల్ల వెంకన్న ,సౌభాగ్యం, హలీమా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)–ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా జిల్లా అభివృద్ధి పనులకు సంబంధించి పొదెం వీరయ్య జిల్లా కలెక్టర్‌తో సుధీర్ఘంగా చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో వరదలు పొంచి ఉన్నాయని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా భద్రాచలం నూతన కరకట్ట పనులు సకాలంలో పూర్తి చేపించాలని కలెక్టర్ ను కోరారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసి, వైద్యులను కూడా అందుబాటులో ఉండే విధంగా రోగులకు సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు విరివిగా నిర్వహించాలని, తాగునీటి బావులు, బోర్ల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి తక్షణమే చర్యలు చేపట్టాలని, దుమ్ముగూడెం మండలం ప్రగల్లపల్లి ప్రాజెక్టు నిర్మాణం, చర్ల మండల వద్దు పేట చెక్ డాం నిర్మాణం గావించాలని, వెంకటాపురం, వాజేడు మండలాల్లో సాగునీటి కల్పనకు గుండ్ల వాగు,పాలెం వాగు ప్రాజెక్టుల ఆధునికరణపై దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. అసంపూర్తి రహదారి నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు తక్షణమే విద్యార్థులకు అంది విద్యా ప్రమాణాల పెరుగుదలకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, భద్రాచలంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చొరవ చూపాలని అందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని కోరారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనాల దొంగను పట్టుకున్న 1 టౌన్ పోలీసులు



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద శుక్రవారం ఎస్సై విజయ తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు వారిని చూసి ద్విచక్ర వాహనంతో అటుగా వస్తున్న ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని పట్టుకున్నారు. అనంతరం అతనిని విచారించగా అతని పేరు సల్లా చంద్రశేఖర్, హౌసింగ్ బోర్డు కాలనీ, చుంచుపల్లి, సొంత ఊరు రత్నాల చెరువు, మంగళగిరి, గుంటూరు జిల్లా అని తెలిపాడు. కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో 3 బైకులను దొంగతనం చేసినట్లుగా అతను అంగీకరించడం జరిగిందని వన్టౌన్ సిఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంలో ప్రతిభ కనపరిచిన హెడ్ కానిస్టేబుల్ ఘని, కానిస్టేబుళ్ళు సురేష్, వీరన్న, నరేష్, ప్రసాద్‌లను సిఐ అభినందించారు.

## మున్సిపల్ కమిషనర్‌తో జరిగిన చర్చలు విఫలం

**–సమ్మె యదాతదం అంటున్న కార్మికులు.**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు మున్సిపల్ కార్మికులు తమ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన సమ్మె శుక్రవారంతో రెండో రోజు కు చేరింది. రెండో రోజు కూడా విధులు బహిష్కరించి న మునిసిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు తమ నిరసనను కొనసాగించారు. దీంతో స్పందించిన కమిషనర్, మేనేజర్, కార్మిక సంఘాల నాయకులు అయిన షేక్ యాకుబ్ షావలి,టి కృష్ణ, నాయిని కృష్ణ, భారతి, భూలక్ష్మి ఉమా చుక్క రామచందర్ సంజీవ్ తో చర్చలు జరిపారు. పిఆర్సి మేడే కానుక, పిఎఫ్, పెండింగ్ సమస్యల పై చెల్లింపులు చేసేందుకు మున్సిపాలిటీలో నిధులు లేవని కమిషనర్ పేర్కొన్నారు. కనీసం మేడే కానుకైనా, ఒక జీతం అయినా చెల్లించాలని మున్సిపల్ కార్మికులు కోరారు. దీనికి కమిషనర్ మాట్లాడుతూ సోమవారం జిల్లా ఉన్నతాధికారులకు సమస్యలను రాతపూర్వకమైన నివేదిక ఇస్తాము అనడంతో ఇందుకు కార్మికులు అంగీకరించలేదు. పాలకవర్గం జోక్యం చేసుకోవాలని తక్షణం చెల్లింపులు చేయాలని కార్మికులు కోరారు. సమస్య లు పరిష్కారం కాకపోవడంతో సమ్మె యధాతథంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న, గురునాథం, డి.మహేష్, సిహెచ్ కుమార్, సంధ్య, ఎల్లాబాయ్, వరలక్ష్మి, భాగ్యమ్మ, రాజమ్మ,వెంకటమ్మ పుష్ప,వేణు, సాంబరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్) – మండలంలోని చింతకుంట లక్ష్మయ్య గుంపు గిరిజన గ్రామాల్లో శుక్రవారం మోరంపల్లి బంజర్ పిహెచ్ సి వైద్యాధికారి లక్ష్మీ సాహితీ సిబ్బందితో నడిచి వెళ్లి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ రెండు గ్రామాలలో 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మరికొందరికి రక్త పరీక్షలు చేసి వివిధ రకాల మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ లక్ష్మీసాహితి మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు పరిసరాల పరిశుభ్రత తోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి రవి, ఎస్ భవాని ,వెంకట్రావు, సుందర వేణి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7న మాదిగల "ఆత్మగౌరవ కవాతు"

**– చలో వరంగల్ జయప్రదం చేయండి.**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – జులై 7వ తేదీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎబిసిడి వర్గీకరణ కోసం వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు పేరుతో జరిగే కవాతును జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్–ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎన్.వెంకన్న, కో కన్వీనర్ వి.రాంమూర్తిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంఆర్‌పిఎస్ పాల్వంచ మండల అధ్యక్షులు జి.శ్రీను అధ్యక్షతన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఎంఆర్‌పిఎస్–ఎంఎస్‌పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మందకృష్ణ ప్రారంభించిన ఉద్యమం నేటితో 30 యేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో జరిగే కవాతును జయప్రదం చేసేందుకు మాదిగ ప్రజానీకం సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు కె.సోమయ్య, జిల్లా సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల ఇంచార్జీ గురునాథం, సీనియర్ నాయకులు యాకయ్య, తిరుపతయ్య, శ్రీను, బిసి సంఘా నాయకులు బి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గౌతంపూర్ లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన.

**– పంచాయతీ సెక్రటరీ జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమం**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఐఏఎస్ ఆదేశానుసారం గౌతంపూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ సత్యనారాయణ సూచనలతో పంచాయతీ సెక్రటరీ జ్యోతి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం గ్రామసభ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా,వ్యాధి నిరోధకత లేకుండా, అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండెనొప్పి, పక్షవాతం, పుపూస రక్తపోటు, అందత్వం, పిత్తాశయరాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రామ సమాఖ్య వివోఏ పద్మ డ్వాక్రా మహిళలు ఏఎన్ఎం విజయకుమారి, కౌసల్య, కాంతామని, ఆశాలు నిర్మల, సరోజ, సరిత, వెంకటలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ కేస్లీ, పంచాయతీ గుమస్తా శివ, గ్రామపెద్దలు రవీందర్, వివోఏ జాల, విజయ, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల "శుభ్రతే" ఆరోగ్యానికి "రక్ష"

## ముందస్తు జాగ్రత్తలతో ప్రాణాంతక వ్యాధులు నివారణ





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పరిసరాల పరిశుభ్రతే ప్రాణాంతక వ్యాధుల నివారణ కు మార్గమని పరిసరా శుభ్రత ఆరోగ్యానికి రక్షణ అని వైద్య అధికారులు వెల్లడించారు.

పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా గ్రామంలో డాక్టర్ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో స్థానిక వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తో డ్రైడే ఆక్టివిటీస్ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి లోపల వీధులలో నీటి నిల్వ లేకుండా చేసి అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేసి వీధులలో బ్లీచింగ్ పౌడర్ ని చల్లారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించారు. పరిసరాల పరిశుభ్రత, ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి నివారణ, ప్రణాళిక ల గుర్చిపలు సూచనలు చేశారు. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ గా సంక్రమించే వ్యాధులు దోమల ద్వారా ఈగల ద్వారా ప్రభలే అవకాశం ఉందని ప్రజలందరూ చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధుల గురికాకుండా ఉండొచ్చని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు ఈగల ఉధృతి వలన ప్రాణాంతకమైన వ్యాధులు డెంగ్యూ, మలేరియా, ఆహార కలుషితం, నీటి కలుషితం వలన టైఫాయిడ్, తీవ్రమైన విరోచనాలతో బాధపడే అవకాశం ఉందని అపరిశుభ్రత వలన నులిపురుగులు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. ముందస్తు జాగ్రత్తలు ద్వారా ప్రాణాంతక వ్యాధి డెంగ్యూ ను నివారించ వచ్చని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సమస్త నిర్వహించిన సర్వేలో దేశంలో డెంగ్యూ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా ఉన్నట్లు పేర్కొంది. ప్రస్తుతం నాలుగు రకాల తెగలుగా ప్రమాదం పొంచి ఉన్నదని అంచనా వారు వేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ కళావతి, హెచ్ ఇ ఓ శ్రీనివాస్, హెచ్ ఎస్ ప్రకాష్ రావు, నాగేశ్వరరావు, ఏఎన్ఎం కుమారి, నాగమణి, ఆశా కార్యకర్తలు నిర్మల, కుమారి, నాగలక్ష్మి, రమాదేవి, రజిని, యశోద, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్ డౌన్

**జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పై దాడికి నిరసన**

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి**



**సూర్య ప్రతినిధి/సత్తుపల్లి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని రవాణా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ రమేష్ పై గురువారం సాయంత్రం ఆటో యూనియన్ నాయకుడు అమనుల్లా ఖాన్ భౌతిక దాడికి నిరసనగా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో ఎం.వి.ఐ యోగీశ్వర్ జాదవ్ ఆద్వర్యంలో అధికార్లు,సిబ్బంది శుక్రవారం పెన్ డౌన్ చేశారు.ఈ సందర్బంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ రవాణా శాఖలోని ఉద్యోగ సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాడు పెన్ డౌన్ కార్యక్రమం చేయాలని నిర్ణయించాయని.నిరసనలో బాగంగా సత్తుపల్లి ప్రాంతీయ రవాణా శాఖ ( ఎం.వి.ఐ) కార్యాలయం నందు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినామన్నారు. సమస్యలుంటే అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని,ఈ విధంగా అధికారులపై భౌతిక దాడులు చేయటం సరికాదని.తక్షణమే నిందుతుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ సూచనతో అధికారులు మద్యాహ్నం నుండి పెన్ డౌన్ కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వంశీ,పవన్ హెూంగార్డ్ లు ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించిన బిజెపి ఎన్నికల వార్ రూమ్ ఇంచార్జ్ అవనికాంత్ పాండే



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో వార్ రూమ్ ఇంచార్జ్ శ్రీ అవనికాంత్ పాండే బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తో కలిసి ఖమ్మం నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవినీకాంత్ పాండే మాట్లాడుతూ, గత మూడు రోజులుగా ఖమ్మం జిల్లాలోని నాయకులను కార్యకర్తలను కలుస్తున్నానని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధం కావాలని అన్నారు, ఖమ్మం జిల్లాలో పార్టీ విస్తృతంగా ముందుకు పోతుందని అందుకు ఉదాహరణ గత పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఓట్లు రావడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా పార్టీని గ్రామ గ్రామానికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లిక అంజయ్య, కిసాన్ మొర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి ఖమ్మం టూ టౌన్ ప్రెసిడెంట్ తాజనోద్ భద్రం, టూ టౌన్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, నగర కార్పొరేషన్ మేయర్ పునుకొళ్ళు నీరజ లు దివంగత నేత భారతదేశ మాజి ప్రధాని స్వర్గీయ పి.వి నరసింహారావు జయంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....బహుభాషా కోవిదుడు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అనతరం నగర కార్పొరేషన్ మేయర్ పుణుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ..తెలంగాణ ముద్దు బిడ్డగా ప్రధాన మంత్రి హెూదాలో ఆయాన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ .బి.సి.సెల్ ఉపాద్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ ఉపాద్యక్షులు బి.హెచ్ రబ్బానీ, జిల్లాఐ .ఎన్.టి.యు.సి,మైనార్టి,ఎస్సిసెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, ఆళ్ళ అంజిరెడ్డి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్,జిల్లా ఓ .బి. సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, జిల్లా నాయకులు శెట్టి రంగారావు,ఎం.డి.వై పాషా, నగర కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి రమేశ్, గడ్డం వెంకటయ్య, రజి, కొలిపొంగు రమేశ్, శ్రీదేవి, ప్రతిభారెడ్డి, సంపటం నరసింహారావు, వాసిమ్ ,తవిడబోయిన రవి,భూక్యా సురేష్ నాయక్, గాదర్ బాబు, నూకారపు వేంకటేశ్వర్లు, మహమ్మోద్, కాసిబోయిన శ్రీను, జయ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలపై రైతు సోదరుల సూచనలు ఇవ్వండి

## నేడు 29తేదిన సింగరేణి సొసైటీలో ప్రత్యేక సమావేశం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్28)తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పంట పెట్టుబడి సహాయ పథకం పకడ్బందీగా అమలుకు రైతుల సలహాలు సూచనలు తీసుకోవాలని నిర్ణయించిందని కారేపల్లి సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు,కార్యదర్శి బొల్లు హనుమంతరావు తెలిపారు.శుక్రవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు భరోసాపై రైతుల సలహా,సూచనల అభిప్రాయాలను శేఖర్ కోసం శనివారం సింగరేణి సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గతంలో రైతు బంధు పథకం అమలులో జరిగిన తప్పిదాలు, పొరపాట్లు జరగకుండా చూడటానికి ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, రైతు పెట్టుబడి సహాయాన్ని పథకం దుర్వినియోగం అయిందని ఆరోపణల నేపధ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టు బడి సహాయ పథకం అమలకు రైతు సూచనలు కోరుతుందన్నారు. అయితే ప్రత్యేక సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి హాజరుకానున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంకు సింగరేణి మండల రైతు సోదరులు హాజరై రైతు భరోసా అమలకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు ఇవ్వాలని వారు కోరారు.ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య,బానోతు హీరా లాల్,మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, కొత్తూరు రామారావు,మధ్యాహ్నపు శ్రీనివాస్,ఇల్లంగి పాప తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అడిషనల్ కమిషనర్‌పై దాడికి : వైరా ఆర్టిఏ సిబ్బంది నిరసన





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాదు రవాణా శాఖ కార్యాలయంలో రవాణా శాఖ అడిషనల్ కమిషనర్ పై ఆటో యూనియన్ నాయకులు దాడులను నిరసిస్తూ వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సిబ్బంది విధులు బహిష్కరించి పెన్డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులపై ఆటో యూనియన్ నాయకులు దాడులు నిర్వహించటం బాధాకరమని అన్నారు నిరంతరం సేవలందిస్తున్న రవాణా శాఖ అధికారులపై దాడులు నిర్వహిస్తే వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు దాడులకు నిరసనగా రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు పెన్డౌన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు రవాణా శాఖ అధికారులు పెన్డౌన్ కార్యక్రమం చేపట్టడంతో కార్యాలయం వద్దకు వచ్చిన దూర ప్రాంత లైసెన్సుదారులు వెను దిరిగి పోయారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్స్ పంపిణీ



**ఎర్రుపాలెం, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చోప్పకట్లపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సుదర్శన్ ఫౌండేషన్ అధినేత, పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో 30 మంది పేద విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారుపల్లి. రాజారావు, ఉపాధ్యాయులు యన్. వెంకటేశ్వరరావు చేతుల మీదగా నోట్ బుక్స్, పెన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, ఫౌండేషన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పి.వీ జయంతి వేడుకలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** పీవీ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురంశెట్టి కిషోర్ పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమాన తెలివితేటలు, బహుభాషా ప్రజ్ఞాపాఠవంతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన గొప్ప మేధావి పీవీ అని కొనియాదారు.భారతదేశం ఉన్నన్ని రోజులు ఆయన పేరును దేశ ప్రజలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ప్రధానిగా తొలిసారి దక్షిణాది నుంచి దేశానికి నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి అని, పీవీకి ముందు, ఆయన పాలన తర్వాత అన్నతీరుగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చారని తెలిపారు. 16 భాషల్లో అద్భుతమైన భాషా ప్రావీణ్యం ఉన్నా కొన్నిసార్లు, తన మౌనమే తన భాషగా గొప్ప పాలన నిర్వహించారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా భారతదేశమే ఆశ్చర్యం చెందేవిధంగా, తాను పెద్ద భూస్వామ్యకుటుంబం నుంచి వచ్చినా, తన సొంత భూమి 800 ఎకరాలు ఆనాడు భూసంస్కరణల్లో భాగంగా ప్రభుత్వానికి దారాధత్తం చేసి దేశానికే ఆదర్శంగా నిలబడ్డ నాయకుడు పీవీ నరసింహారావు అని తరువాత విద్యారంగంలో మంత్రిగా ఒకసారి అవకాశం వస్తే నవోదయ పాఠశాలలు, గురుకులాలు పెట్టి ఇవాళ పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట వేసిన సంస్కరణశీలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటివెంకటేశ్వరరావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, సంపసాల రామకృష్ణ మధిర పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి, ఆవుల శీనులి మొదలగు వారు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని పీ.వీ సేవలు మరువలేనివి – సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పి.వి చిత్రపటానికి పూలమాలవేసి నాయకలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, సంస్కరణలు తీసుకొొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడు పివీ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్,కడియం శ్రీనివాసరావు, అనుమోలు కృష్ణారావు,శీలం వెంకట్రామిరెడ్డి, నన్నపనేని రామారావు, జి బాబురావు,బుర్ర వెంకటనారాయణ, బానోత్ శ్రీను ,దేవరకొండ అనిల్ కుమార్ ,నంద్రు జనార్ధన్ , షేక్ బాజీ పాల్గొన్నారు.

# కారేపల్లి(సింగరేణి)రైలు సమస్యలను పరిష్కరించాలని వినతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్28) మండలం కేంద్రంలోని కారేపల్లి రైల్వే జంక్షన్ లో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ కారేపల్లి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యుడు,బిజెపి సీనియర్ నాయకుడు తురక నారాయణ శుక్రవారం హైదరాబాదులోని దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.రైల్వే స్టేషన్ విషయంలో గతంలో ప్రయాణించిన రైళ్లన్నీ పునరుద్ధరించాలని,ప్రత్యేకంగా ఈ మార్గం ద్వారా నడుస్తున్న అన్ని రైళ్లను కారేపల్లి స్టేషన్లో నిలుపుదల చేయాలని,బుకింగ్ కార్యాలయం ప్రారంభించాలని,భద్రాచలం నుంచి తిరుపతి వరకు రెండు పుణ్యక్షేత్రాలను కలిపే విధంగా ఒక రైలును ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రంలో కోరినట్లు నారాయణ పేర్కొన్నారు. గతంలో సైతం దక్షిణ మధ్య రైల్వే శాఖకు పోస్టు ద్వారా పంపిన దరఖాస్తులను సైతం రైల్వే డిఆర్ఎం శ్రీనివాస్ జి కు అందజేసి సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు.

# పండిట్స్,పీఈటీ పోస్టులను అఫ్ గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలి...తెలంగాణ యుటిఎఫ్ డిమాండ్..

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి.. యుటిఎఫ్ డిఎస్ నాగేశ్వరరావు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్28) మండలంలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్,పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని,టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లిలో కే. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్,పీఈటి పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేస్తూ గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది పండిట్స్,పిఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు పొందిన విషయం విధితమే.గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్య ఉదాసీన వైఖరి కారణంగా గిరిజన సంక్షేమ శాఖలో ఒక్క పండిట్స్ పిఈటి పోస్టులు అప్గ్రేడ్ కాకపోవటం వల్ల గిరిజన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మోడీఫైడ్ సర్వీస్ రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 16 దస్త్రం కి మోక్షం కలిగినా,నేటికీ గిరిజన ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల మార్గదర్శకాలు విడుదల కాలేదని వారు మండిపడ్డారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయకుండా సిఆర్ టి ల శ్రమ దోపిడీతో కాలయాపన చేస్తూ వారి సర్వీసునూ క్రమబద్ధీకరించకుండా,గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు.మరోపక్క సంక్షేమ రంగంగా పాలకులు చెప్పుకుంటున్న గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ కమీషనర్ ను మరియు డైరెక్టర్లను నియమించకపోవడం సంక్షేమ శాఖ పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందన్నారు.వెంటనే గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల మార్గదర్శకాలను విడుదల చేయాలని,పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి,ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగలక్ష్మి, సూర్య,ఎం నాగేశ్వరరావు, గంగాధర్,రామారావు, పద్మ, దేవ్ సింగ్, రాంబాబు,సక్రాం,వీరన్న తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై అధికారుల నిలదీత

**సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం**



**బోనకల్, జూన్ 28 సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షత వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రగతి నివేదికలు, సమీక్షలనుద్దేశించి జరిపే సర్వసభ్య సమావేశం నామమాత్రపు అధికారులు, ప్రజా ప్రతినిధుల హాజరుతో నామాత్రంగానే ముగిసింది. కొన్ని శాఖల అధికారులతో పాటు ఆరుగురు ఎంపిటీసిలు మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. పెద్ద బీరవల్లి ఎంపీటీసీ దేవమణి ప్రజా సమస్యలపై మాట్లాడుతూ రేషన్ కార్డుల విషయంలో జాప్యం జరుగుతుందని, అర్హులైన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనిపై తహసిల్దార్ పున్నం చందర్ స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చేర్పుల ద్వారా కొత్తగా పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. వరుసగా మూడు నెలల పాటు రేషన్ తీసుకోని వారి రేషన్ కార్డు రద్దవుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా మండలంలో 5 గ్రామాలలో బోర్లు వేసారని, కొన్నిచోట్ల ఆ బోర్లలో నీటి లభ్యత లేదని, ఇదిలా ఉండగా కనీసం స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా బోర్లు ఎలా వేస్తారని వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ మిషన్ భగీరథ ఏఈని ప్రశ్నించారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి సంబంధించి పశు వైద్యాధికారులు సక్రమంగా రావడం లేదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు ప్రశ్నించగా, వైద్యాధికారి అన్వేష్ స్పందిస్తూ అందుబాటులో ఉండేలా చూసుకుంటామన్నారు.ఐకెపి ఏపిఎం పద్మలత మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల మంది మహిళా సంఘ సభ్యులను వాటాదారులుగా చేర్చుకోనున్నామని తెలిపారు. ప్రతి మండలానికి 4వేల మంది సంఘ సభ్యులను వాటాదారులుగా చేర్చుకుంటున్నామన్నారు. బోనకల్ మండలానికి సంబంధించి ఇప్పటికే నాలుగు వేల దరఖాస్తులు తమకు చేరాయన్నారు. 70% సబ్సిడీతో రెండు లక్షల విలువైన రెండు గేదెలను సభ్యులకు పంపిణీ చేయనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీవో లకావత్ రాజు, ఎంపీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు





### సూర్య కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం

### రంగంలోకి వైద్య, ఆరోగ్య శాఖ

### డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా చకుండా చర్యలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** అధిక విష జ్వరాలతో బాధపడుతున్న జల్లెపల్లి గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిమాలతిసందర్శిచి గ్రామంలో పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. జ్వరాలతో బాధపడుతున్న రోగుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల తర్వాత వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిర్విరామంగా శ్రమిస్తున్నది. పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పంచాయతీ అధికారులే కాకుండా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాలుపంచుకుంటున్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా చేస్తున్నారు. బురద నీటిలో బ్లీచింగ్ చేస్తు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరిగి జ్వర సర్వేలు చేస్తున్నారు. ఎక్కడైనా డెంగ్యూ, మలేరియా కేసులు నమోదైతే అక్కడ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. మంచి నీటి పైప్ లైన్ల లీకేజీలను వెంట వెంటనే గుర్తించి అరికడుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాలతి జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ డిప్యూటీ సీఈవో బి నాగలక్ష్మి ఎంపీడీవో శేషాద్రి ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి ఎంపీ ఓ రాజేశ్వరి పి హెచ్ ఎన్ నిర్మల జ్యోతి హెచ్ ఇ ఓ నరేష్ రామయ్య సూపర్వైజర్ టీవీ వి కుమారి ఏఎన్ఎం నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని పీవీకి ఢిల్లీలో నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి





**ఖమ్మం, సూర్య బ్యూరో :** మాజీ ప్రధాన మంత్రి పీవీ.నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘన నివాళి అర్పించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..జాతీయ రాజకీయాలలో అపర చాణక్యుడిగా పేరొందారని తెలిపారు. పీవీ తన సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేశారని చెప్పారు. బహుభాషా కోవిధుడని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. దేశం పక్షాన గొప్ప ఆర్థిక వేత్తగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే ఐపీసీ సెక్షన్ 420 కింద కేసులు నమోదు : పోలీస్ కమిషనర్‌లి





**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే ఐపీసీ సెక్షన్ 420 కింద కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 45 మంది ద్విచక్ర వాహనదారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేయాలని, అలాగే చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. ఇకపై నెంబర్ ప్లేట్ తారుమారు చేసినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడ పడితే అక్కడ సీజ్ చేయాలని ఈ మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, నంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

# స్తంభాద్రి మల్టీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ రేపే గొప్ప ప్రారంభం

**ఖమ్మం (సూర్య బ్యూరో) :** డాక్టర్లే మేనేజ్ మెంట్ గా నడపబడుచున్న సువిశాల మైన హాస్పిటల్ స్తంభాద్రి మల్టీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. న్యూరో, ట్రామాకేర్, ఆర్థోపెడిక్, హార్ట్, యూరాలజి క్రిటికల్ కేర్ విభాగాలలో ఆత్యాధునిక వైద్య సదుపాయుములతో ఈ నెల 30 న ఉదయం గం:10-10 నిమిషాలకు ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు. ఈ ప్రారంభోత్సవమునకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం లోక్ సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, వద్దిరాజు రవి చంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు, ప్రత్యేక ఆహ్వానితులు డి.ఎం.అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.మాలతి, ఐ .ఎం. ఏ . ప్రతి నిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. డాక్టర్ గట్టి నేని సురేష్, న్యూరోసైన్స్ సర్జన్, డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్. ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్ మెంట్ వైద్యులు, డాక్టర్ రాఘవేంద్ర గుమ్మడి యూరాలజి అండ్ ఆంద్రాలజి, వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ సుమంత్ పోగిపర్తి. జనరల్ మెడిసిన్, డాక్టర్ వర్షతేజ పేర్ల, కార్డియాక్సైన్స్ నిపుణులు (గుండె సంబంధ). డాక్టర్ సృజన చావా రేడియాలజి, డాక్టర్ నవ్యశ్రీ లలిత, క్రిటికల్ కేర్, డాక్టర్ యష్మిత దోగి పర్తి న్యూట్రిషన్ స్పెష లిస్ట్. ఈ ప్రముఖ వైద్యులు స్తంబాద్రి హాస్పటల్ నందు వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ మేనేజ్ మెంట్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించనున్నారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్









**ఖమ్మం, (సూర్య బ్యూరో):** యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టిజిఎస్ టిఇపి, హైదరాబాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి మెగా జాబ్ మేళా కు 2014 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 571 మంది యువత ఎంపికయి, నియామక ఉత్తర్వులు పొందారని, 1043 మంది యువత మొదటి రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని, రెండో రౌండ్ ఇంటర్వ్యూకి అర్హత పొందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉద్యోగార్థులకు శు భాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కూసుమంచి ఎంపిపి బి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సిఐ జనార్దన్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలాన్ని ఆపాలి

**-సింగరేణి సంస్థ కు బొగ్గు గనులు కేటాయించాలి.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శిఅన్నవరపు కనకయ్య**

**-పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి సిపిఎం నిరసన**






పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)– కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ దేశ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నటరాజ్ సెంటర్ లో పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు బొగ్గు బ్లాకులు కేటాయించడం సిగ్గు చేటన్నారు. కోల్ ఇండియా, సింగరేణి సంస్థ కు బొగ్గు గనుల ను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 9రౌండ్లలో 107 బ్లాకులను వేలం వేసిందని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో బిజెపికి చావు తప్పి కన్ను లొట్టపడ్డా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊగిసలాట వద్దని కోరారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి, కోయగూడెం ఓసి-3 బ్లాకులని వేలం వేశారని ,ఆ వేలాన్ని రద్దు చేసి సింగరేణి సంస్థ కు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి బొగ్గు గనుల శాఖ మంత్రి కాగానే దేశంలో 67 బొగ్గు బ్లాకులను, తెలంగాణ రాష్ట్రంలో శ్రావణఖని బొగ్గుబ్లాకును వేలానికి పెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పిన బిజెపి అధికారంలోకి రాగానే మళ్లీ దేశ ప్రజల సంపదను కొల్లగొట్టే పని చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మ చారి, కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ,దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, బి.చిరంజీవి, వీర్ల రమేష్, గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య,ఎస్ ఏ నబి, యలమంచిలి వంశీ, దొడ్డ లక్ష్మినారాయణ, పిట్టల అర్జున్, మోరంపూడి శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు, జి.పద్మ, సున్నం గంగ, మండల కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వర్లు, యాసా నరేష్, మచ్చ రామారావు, జంగిలి వెంకటరత్నం, పాయం నర్సింహారావు, ఈసం నర్సింహారావు, కొమరం కాంతారావు, కే సత్య, వాణి, ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జేయు అగ్రి సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని ఏజెన్సీ గ్రామమైన మాణిక్యారం ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జేయు అగ్రి సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పురుగుమందుల కంపెనీ శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ గారపాటి మురళి మాట్లాడుతూ తమ కంపెనీ వ్యాపార దృక్పథమే కాక వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలను కూడా చేయాలని భావించిందని అందులో భాగంగానే మారుమూల గ్రామమైన మాణిక్యారంలోని పేద విద్యార్థిని, విద్యార్థులకు చిరు సహాయంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జిల్లా డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు మాట్లాడుతూ మాణిక్యారం లాంటి ఏజెన్సీ గ్రామాన్ని ఎంపిక చేసుకొని బీద విద్యార్థులకు సహకారాన్ని అందించడం ఎంతో సంతోషకరమని ఇలాంటి కార్యక్రమాలు తమ పురుగు మందుల కంపెనీ ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయాలని కోరారు. వ్యాపార లక్ష్యమే కాకుండా ప్రజలకు సేవా దృక్పథంతో చేసేటి కార్యక్రమాలు వారికీ ఎంతో మంచి పేరు తీసుకొస్తాయని తమ గ్రామ విద్యార్థినీ, విద్యార్థులకు ఇచ్చిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ స్కూల్ హెచ్ఎం రమేష్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో దొంగతనానికి పాల్పడ్డ మహిళలు



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రమైన బూర్గంపాడులోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని మహిళలు దొంగతనానికి పాల్పడి కార్యాలయంలోని 8 ఇన్వేటర్ల బ్యాటరీలతో పాటు కొన్ని కాగితాలను తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో స్థానికులు గుర్తించి వారిని వెంబడించారు దీంతో వారు పరారైనారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

## శుభ వేడుకలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు,సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. మండల పరిధిలోని రాజారావుపేట గ్రామానికి చెందిన బుస్కా కోటేశ్వరరావు కుమార్తె ఓణీల అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, చౌడం నరసింహారావు, పోతురాజు నాగరాజు,నున్నా కృష్ణయ్య ,లచ్చు నాయక్, రామిశెట్టి రాంబాబు, పాపకొల్లు శివాలయ కమిటీ చైర్మన్ కొదమూరి కోటేశ్వరరావు, కొలిపాక వెంకటేశ్వర్లు,వాంకుడోత్ కిషన్, గోపు రామకృష్ణ ,ధర్మరాజుల వెంకటనారాయణ, బానోత్ ధర్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, భూక్య అమ్ము, అజ్మీరా రాంబాబు, మద్దిశెట్టి వంశీ, నిమ్మటూరి కనకయ్య, మిరియాల కిరణ్ కుమార్, బోడ బాబూలాల్, మాడుగుల నాగరాజు, మంద సురేష్ ,మంద దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రూ 8 లక్షల 31 వేలలు పలికిన టేకులపల్లి సంత వేలం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించు సంత వేలం పాటలో రూ 8 లక్షల 31 వేలకు మూడ్ వాసు సొంతం చేసుకున్నట్లు మండల పంచాయితీ అధికారి గణేష్ గాంధీ తెలిపారు. శుక్రవారం టేకులపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయితీ కార్యాలయంలో టేకులపల్లి, గోలీయాతండా గ్రామ పంచాయితీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సంతను 40వారాలకు వేలం పాట కార్యక్రమం ఎంపీవో గణేష్ గాంధీ ఆధ్వర్యంలో ఉదయం 11.30గంటలకు ప్రారంభించారు. తొలుత ఉదయం 10.30గంటలలోపు రూ 50 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలనే నిబంధన ప్రకారం ఐదుగురు మాత్రమే డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. రెండు గంటల పాటు సాగిన వేలంను టేకులపల్లి గ్రామ పంచాయితీ మూస్తోండా గ్రామానికి చెందిన మూడ్ వాసు రూ 8 లక్షల 31 వేలకు వేలం పాడి సంత నిర్వహణ బాధ్యత చేజిక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గణేష్ గాంధీ, స్థానిక ఎంపీటీసీ జాలది అప్పారావు, గ్రామస్తులు ఇస్లావత్ రెడ్డి, భానుచందర్, భూక్య లాలునాయక్, దారవత్ బాలాజీ, భూక్య ఈరు కప, బోడ మంగీలాల్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణానికి కొలతలు గుర్తింపు

**– ఇండ్లు దెబ్బ తినకుండా నిర్మాణాలు చేపట్టాలి గ్రామస్తులు**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి లంకల వాగు వరకు డ్రైనేజీ నిర్మాణానికి ఆర్ అండ్ బి ఏ ఈ లకన్ నాయక్ శుక్రవారం కొలతల గుర్తింపు (మార్కింగ్) పెట్టారు. చంద్రుగొండ నుంచి లంకల వాగు వరకు 1200 మీటర్లు, రావిచెట్టు నుండి బెండలపాడు వెళ్లే రహదారిలో 300 మీటర్ల వరకు డ్రైనేజీ నిర్మించడానికి రూ 3.12 కోట్లు మంజూరయ్యాయి రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగుల కొలతలు గుర్తించి ఎఈ లకన్ నాయక్ మార్కింగ్ పెట్టారు. జూలై ఒకటో తేదీన డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగులు గుర్తించి ఇరువైపులా 50 అడుగులు గుర్తించి డ్రైనేజీ నిర్మిస్తే చాలా మంది తమ నివాసాలు పూర్తిగా దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం సాధనే లక్ష్యం



– ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం

జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో మండల తాహాశీల్దార్ స్వాతిబిందుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు రోజువారీ కనీస వేతనం ప్రకటించే విధంగా చట్టం చేయాలన్నారు. దేశంలో 60 శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారని, వారిలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, సేద్యం ప్రారంభం నుండి విత్తనాలు పెట్టడం నాట్లు నాటడం, కలుపు తీయడం నీళ్ల కట్టడం పంటల రక్షణ అన్ని పంటల సేకరణ పంటల కోతలు తదితర పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో జీవన కొనసాగిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతనాలు కనీసం 600 రూపాయకు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి కేంద్రం ఐదు లక్షలు రాష్ట్రం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు హామీ ఇచ్చిన విధంగా 12 వేల రూపాయలు జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి రైతులకు ఇచ్చే విధంగా జీవిత బీమా వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ, రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి బానోత్ ధర్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎదలాపురం గోపాలరావు, నాయకులు కృష్ణయ్య, పారుపల్లి కృష్ణారావు, నునావత్ బాబు, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు సాగు రైతులను సందర్శించిన ఏఈఓ లక్ష్మణరావు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –మండలపరిధిలోని ఈ బయ్యారం పంచాయతీ పరిధిలో గల రైతులకు జీలుగు సాగు చేస్తున్న పంట పొలాలను శుక్రవారం వ్యవసాయ శాఖ విస్తరణాధికారి కొమరం లక్ష్మణ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పరిధిలో గల వ్యవసాయ శాఖ అధికారులను కలిసి వారి సర్వే నెంబరుపై పంట నమోదు చేయించుకోవాలన్నారు. జీలుగు సాగుతో భూమిలో నత్రజని శాతం పెరిగి రైతులు పండించే పంట నాణ్యంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు బాలసుబ్బారెడ్డి, యాగంటి అంకిరెడ్డి, ముక్కు శివాజీ రెడ్డి , బట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందిన కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కును కొత్తగూడెం రూరల్ ఏడిఈ యాసిన్ బాధిత కుటుంబానికి కుటుంబానికి అందజేశారు. జనవరి 2024 లో విద్యుత్ ప్రమాదంతో చనిపోయిన రావికంపాడు గ్రామానికి చెందిన కుక్కల శ్రీనివాసరావు కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా నుంచి నిధులు విడుదల అయ్యాయి. దానికి సంబంధించిన రూ ఐదు లక్షల రూపాయల చెక్కును విద్యుత్ శాఖ ఏ.డి.ఈ, కొత్తగూడెం రూరల్, యాసిన్ చేతుల మీదుగా కుక్కల శ్రీనివాసరావు భార్య సుజాత, వారి కుమారుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ, ఎం.ఎల్. నరసింహారావు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని కాపాడిన బ్లుకోల్ట్స్ పోలీసులు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలంలోని గోదావరి నది స్నానగట్టాల వద్ద గోదావరి నదిలో దిగి ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని భద్రాచలం బ్లూ కోల్ట్స్ సిబ్బంది కాపాడారు. కొత్తగూడెంలోని రామవరం కాలనీకి చెందిన భారతి అనే వృద్ధురాలు కడుపునొప్పితో బాధపడుతూ తన పిల్లలను ఇబ్బంది పెట్టలేక ఆత్మహత్యకు పాల్పడటానికి ప్రయత్నించింది. ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని కాపాడి చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన బ్లూ కోల్ట్స్ పోలీసు కానిస్టేబుల్ అధికారులు సురేంద్ర, జంపయ్యలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



## నూతన కలెక్టర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షులు పొదెం, టీపీసీసీ సభ్యులు నాగా



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్‌ను డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాద పూర్వకంగా కలిసి నోట్‌బుక్‌లను కలెక్టర్‌కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సుజాతనగర్‌లో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ నిలిచిపోయి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యతో పాటు పెండింగ్‌లో పలు అభివృద్ధి పనులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని నాగాసీతారాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, రౌతు నర్సింహారావు, బొబ్బల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం పేదింటి కి గొప్ప వరం

– డిసిసిబి బ్యాంకు మేనేజర్ జి ప్రసన్న

చంద్రుగొండ సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం పేదింటికి గొప్ప వరమని డిసిసిబి బ్యాంకు మేనేజర్ జి ప్రసన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామపంచాయతీ సామ్య తండా కు చెందిన కేలోతు బద్రి (40) ఇటివలే అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలు డిసిసిబి బ్యాంకులో రూ 436 రూపాయలతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ఇన్సూరెన్స్ చేయించుకోవడంతో నామినీ అయిన అతని తండ్రి కేలోతు జీవ్లా కు భీమా కింద రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును డిసిసిబి బ్యాంకులో మేనేజర్ జి ప్రసన్న నామినీకి అందజేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు కేవలం రూ 430 రూపాయలతో జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చేయించుకోవడం ద్వారా వారి కుటుంబంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా జీవనజ్యోతి పథకం ఆసరాగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ పూర్ణ, క్యాషియర్ మజీద్, అటెండర్ జే స్వరూపారాణి, నామిని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**-పోడు భూములపై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలుపుదల చేయాలి...**
**-జూలై 1న భద్రాచలంలో ర్యాలీ**
**-ఐటిడిఏ ఎదుట ధర్నా కార్యక్రమం ..**
**-పిఓపి కు వినతి పత్రం అందజేత...**
**-సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చల రంగారెడ్డి వెల్లడి ..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజనలు, గుత్తి కోయ , పేద గిరిజనలు, ఆదివాసిలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇచ్చి అటవీ అధికారుల దాడులు నిలుపుదల చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణం లో ఉన్న సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయములో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశమునకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చల రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జూలై 1న, భద్రాచలం లో ఆదివాసుల ధర్నా నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా పోడు సాగుదారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పోడు రైతులకు పిలుపునిచ్చారు. పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యాంగం విరుద్ధంగా అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా వ్యవహరించి పోడు భూముల సమస్యని సంపూర్ణంగా పరిష్కరించలేదని ఆయన అన్నారు. ఈ ఫలితంగానే నేడు మరోసారి పోడు భూముల అలజడి సాగుతున్నదని, గత ప్రభుత్వాలు గిరిజనులను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా ఆదివాసులకు హక్కులు కల్పించాలని ముఖ్యంగా గుత్తి కోయ గిరిజనులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇచ్చి పోడు భూములకు పట్టాలిచ్చి పేద గిరిజనులకు భూమి సాగులో ఉన్న ప్రతి గిరిజనుడికి హక్కులు కల్పించి పోడు భూమి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేస్తూ జూలై 1న జిల్లాస్థాయి ప్రదర్శనను భద్రాచలంలో నిర్వహిస్తున్నామని, ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించి ఐటిడిఏ పిఓకి వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కనుక జిల్లాలోని పూడు భూముల గిరిజన రైతులు యాదగిరిజనులు ఆదివాసీలు గొత్తి కోయలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కచ్చల కల్పన డివిజన్ కమిటీ సభ్యులు సాయన్న , మునిగేలా శివ ప్రశాంత్, మహిళా సంఘం రమాదేవి, మహేశ్వరి, బ్లెస్సి, రవళి, ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో స్థానిక ఉద్యోగుల కు నోటిఫికేషన్ లో తీవ్ర అన్యాయం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో స్థానిక అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు తీవ్రమైన అన్యాయం జరిగిందని స్థానిక నిరుద్యోగి సాయిప్రశాంత్ రాథోడ్ అన్నారు. శుక్రవారం సింగరేణి సంస్థ సిఎండి బలరాం నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాయి మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తూ, బ్యాక్ లాక్, క్యారీ ఫార్వర్డ్ నోటిఫికేషన్ లేకుండా స్థానికేతలను నియమించబడ్డారని, రాజ్యాంగం ఆదేశాల పట్ల ఈ నిర్భయ విస్మయం సింగరేణి సంబంధిత ప్రాంతాల నుండి అర్హులైన స్థానిక అభ్యర్థులకు సరైన అవకాశాలు కోల్పోయిందన్నారు. స్థానిక అభ్యర్థులు ఈ చట్ట విరుద్ధమైన ఆచారాన్ని ఖండిస్తూ వెంటనే సర్దిద్దాలని సిఎండి బలరాం నాయక్ ను కోరినట్లు తెలిపారు. స్థానిక ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్ విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. స్థానిక పోస్టులో స్థానికేతర్లు నియమకాలని వెంటనే నిలిపివేయాలి. ఉల్లంఘన పై సమగ్ర విచారణ నిర్వహించి రిజర్వుడు పోస్టులను అర్హులైన స్థానిక అభ్యర్థులతో భర్తీ చేసేందుకు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని స్థానిక అభ్యర్థులు మనవి చేశారు. ఈ సమావేశంలో స్థానిక అభ్యర్థులైన సందీప్, ప్రవీణ్, వంశీ, నవీన్, సాయిరాం, సంతోష్, ఆంజనేయులు, మహేష్, తేజంత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని తుమ్మలచేరువు గ్రామ పంచాయితీ లో సుమారు రూ 2 లక్షల మండల పరిషత్ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం మండల ఎంపీపీ ముత్తినేనీ సుజాత కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపిటిసి తాటి పూజిత, ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు కమటం నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్,ఏ ఈ చారి,మాజీ సర్పంచ్ వంక సత్యనారాయణ ,మాజీ ఎంపీటీసీ వంక మంగమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సిఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**– పీ.సీ.సీ.పదవి వచ్చే విధంగా కృషి చేయాలి**
**– డా.పిడమర్తి రవికి క్యాబినెట్ హోదాతో కూడిన నామినేటెడ్ పదవి ఇవ్వాలి**
**– మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ – మోదుగు జోగారావు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రంలో మేదర్ బస్తీలో జరిగిన మాదిగల ముఖ్యనాయకులు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాలుగొన్న మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ ఎం.పి.స్థానాలను కోల్పోయిన మాదిగలకు జనాభా దామాషా ప్రాకారం మాదిగలకు 12% రిజర్వేషన్ ప్రకారం నామినేటెడ్ పదవులతో పాటు పి.సి.సి.పదవి ఇచ్చి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని గుర్తు చేసినారు. డా పిడమర్తి రవికి క్యాబినెట్ హోదాతో కూడిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో బీరియా భీమ్‌రాజ్, సతీష్, కుమార్, మనోహర్, రవికుమార్, తిరుపతి, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల గ్రామాల్లో అవగాహనకు కృషి చేయాలి.

**– ప్రత్యేకాధికారి, తహశీల్దార్ సూర్యనారాయణ.**
**– జానంపేట లో అవగాహన ర్యాలీ.**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని అరికట్ట వచ్చని గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి తహశీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. జానంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి(తహశీల్దార్) సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల వయస్సు నుండి 20 ఏళ్ల యుక్త వయస్సు కలిగిన వారిలో వచ్చే ఈ సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి జన్యు పరమైన రక్త హీనత కారణంగా వస్తుందని అన్నారు. ఈ మేరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ద్వారా వ్యాధి నిర్మూలనకు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జి నాగిని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# జాబ్ క్యాలెండర్ ప్రకటించండి..!!

**–జాబ్ మేళాలు ఎవర్నీ మోసం చేయడానికి..??**
**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్ మేళాలు అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ యువజన విభాగం కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి పీసీసీ అధ్యక్షుడు,నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతీ సంవత్సరం జూన్ 2 తేది కల్లా ఖాళీ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి ఎప్పటి నుండి ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సాయి, గుడివాడ రాజేందర్, వంగా రవిశంకర్, సందేలా సందీప్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలో ప్రాథమిక విద్యపై టీచర్లకు శిక్షణ




టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు ప్రభుత్వం చేపట్టడంతో శుక్రవారం వెంకటయ్య తండా స్టేజి గ్రామంలో టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమంను శిక్షణ అధికారి కవిత, శారదలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మంగతార అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రరావు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్‌వాడీ కేం ద్రాల ద్వారా పిల్లలకు పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పిల్లలలో ఎత్తు బరువు పెరు గుదలకు, రక్తహీనత లేకుండా బలవర్ధకమైన పౌస్టికా హారం అందించాలని, రక్తహీనత ఉన్న మహిళలు, బాలి కలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి సూప ర్వైజర్ ఇంటింటికీ వెళ్లి బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తుంచి



బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించేలా తల్లులకు అవగాహన కలిపించాలని, మండలాలలో ఎస్ ఏఎం( అతితీవ్ర లోప పోషణ) ఎంఎఎం (తీవ్ర లోప పో షణ) లేకుండా చేయాలని సంబంధిత సూపర్‌వైజర్లుకు ఆదేశించారు. బలహీనంగా, ఎదుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారంతోపాటు, అంగన్‌వాడీలలో బాలామృతాన్ని కచ్చితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలానికి చెందిన సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే

**– ట్రాఫిక్ ఎస్సై నరేష్**



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కె.నరేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టి నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్, డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై నరేష్‌తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వేలంలో రూ. 15.04 లక్షలు

**– నగదు ప్రభుత్వఖాతాలో జమ –ఎంటిఓ సుధాకర్**



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన, అన్ క్లెయిమ్డ్ వాహనాలకు ఈ నెల 27 న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 323 వాహనాలకు అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఇందులో 306 ద్విచక్ర వాహనాలు, 17 కార్లు/ఆటో లకు వేలం నిర్వహించినట్లు ఎంటిఓ సుధాకర్ తెలిపారు. ఈ వేలంపాట ద్వారా సేకరించిన రూ.15,04,000/–లు నగదును ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ వేలంపాట నియమిత కమిటీ ఆధ్వర్యంలో జరిగిందని తెలియజేసారు. కమిటీ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఈ వేలంపాటకు నోడల్ అధికారిగా డిఎస్పీ మల్లయ్య స్వామిని, సభ్యులుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంటిఓ సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబులను నియమించారు.





# ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బరిగెల

**– అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణానికి చెందిన బరిగెల భూపేష్‌ను వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్". (డబ్ల్యూఈఓ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు భూపేష్‌ను అభినందించారు. ఇటీవల" డబ్ల్యూఈఓ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భూపేష్ ఎన్నికవ్వడం పట్ల జాతీయ అధ్యక్షుడు సిహెచ్.భద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి, జిల్లా కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రమోషన్‌పై వెళ్తున్న టీఎస్పీటీఎ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్

**– గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల ఘన సన్మానం.**



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని యంపిపిఎస్ సర్వారం పాఠశాలలో పనిచేస్తున్న రోజులలో, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులకు చక్కని పాఠాలు బోధిస్తూ, మంచిగా ఉంటూ చక్కటి స్నేహాన్ని, అనుబంధాన్ని కొనసాగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల మనసులో గ్రామములో, పాఠశాలలో మంచి పేరు సంపాదించుకున్నారు. వారు ఈ పాఠశాల నుండి వెళ్లాడాన్ని, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ బాధను వ్యక్తం చేసినారు.. అంతేకాకుండా ఎండి.లాల్ మహమ్మద్, తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టీఎస్పీటీఏ) జిల్లా అధ్యక్షుడుగా నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప ఉపాధ్యాయ నాయకుడు. ప్రమోషన్ పై పాల్వంచ మండలంలోని జెడ్పిహెచ్ఎస్, నాగారం వెల్లడమైనది. అందుకు గాను శుక్రవారం పాఠశాలలో అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.రామకోటమ్మ, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బి.మంగిలాల్, జి.శంకర్, లక్ష్మి, బుల్లి, సరోజ, భాజి, తదితరులు పాల్గొన్నారు.

# ఇ.పి.ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను 60 నుండి 100 పెంపు



**-సెక్యూరిటీ, పర్సనల్ జీఎం బి.ఆర్ ధీక్షితులు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ లో మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న ఈపి ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఉన్న 60 పోస్టులను 100 కు పెంచామని సెక్యూరిటీ, పర్సనల్ జీఎం, వెల్ఫేర్ , ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్. ధీక్షితులు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో మణుగూరు ఏరియా లో పని చేయటానికి ఖాళీగా ఉన్నాఇ.పి. ఆపరేటర్ ట్రైనీ( కేటగిరీ-5) ఉద్యోగాలను 60 పోస్టుల నుండి 100 పోస్టులకు పెంచామని, ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18 నుండి 21 వరకు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ లో ఉత్తీర్ణులైన మొత్తం 828 అభ్యర్థులకు ఈనెల 30న సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ ,పి.జి. కళాశాల, కొత్తగూడెంలో వ్రాత పరీక్ష నిర్వహించబడునని, ఈ వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి అసెస్మెంట్ మార్కులు, డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష మార్కులు కలిపి, అభ్యర్థుల ఫైనల్ మార్కుల జాబితా అదే రోజు హెడ్ ఆఫీసు నోటీస్ బోర్డు నందు ఉంచుతామని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానిక అభ్యర్థులకు కేటాయించిన రిజర్వేషన్ అనుసరించి 100 ఇ.పి. ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టుల ఖాళీలు భర్తీ చేయబడునని, ఈ ఎంపిక ప్రక్రియలన్నీ పూర్తిగా కంప్యూటర్ ద్వారా, మానవ ప్రమేయం ఏ మాత్రము లేకుండా, నిష్పక్షపాతంగానూ, చట్టబద్ధంగాను తగిన భద్రతా, విజిలెన్స్ ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కావున అభ్యర్థులకు మధ్య దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేసారు. ఎంపిక మొత్తము పూర్తిగా మెరిట్ ఆధారముగా నిర్వహించబడునని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేస్తుంటే వాటి ఆధారములతో కూడిన సమాచారము ఏదైనా లభించినచో, కంపెనీ ఉన్నతాధికారులకు గాని, విజిలెన్స్ అధికారులకు గాని తెలియజేసిన యెడల వెంటనే తగు చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

# పదవీ విరమణ పొందిన వారి సిఎంపిఎఫ్ క్లెయిమ్ లను పూర్తి చేయాలి

**-పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిఎం ధీక్షితులు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి ఛాంబర్ లో శుక్రవారం అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సెక్యూరిటీ, పర్సనల్, వెల్ఫేర్ ఆర్సి, జిఎం ఐఆర్,పిఎం (ఎఫ్ఏసి) బి.ఆర్. ధీక్షితులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ధీక్షితులు సి-కేర్ పోర్టల్ ద్వారా పదవీ విరమణ పొందిన వారి సిఎంపిఎఫ్ క్లెయిమ్ లను త్వరిత గతిన పూర్తి చేయాలని, సింగరేణి వ్యాప్తముగా గల ప్రతీ కాంట్రాక్టు కార్మికులకు వారి ఆరోగ్య సంరక్షణ కొరకు హెల్త్ చెకప్ చేయుటకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఉద్యోగి, డిపెండెంట్ల ఫోటోలను హెచ్ఎంఎస్, డిఎంఎస్ పోర్టల్ లో పొందు పరిచే పక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. కన్వేయన్స్ వాహన యజమానులు,డ్రైవర్లు సిఎంపిఎఫ్ రికవరీ, ఇకపై ప్రతీ ఉద్యోగి క్వార్టర్లకు సంబంధించిన అంశాలను క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎస్ఏపి) నందు పొందు పరిచే విధానాన్ని, అండర్ గ్రౌండ్ నుండి ఉపరితల గనులలో పనిచేయుట ఆసక్తిగల ఓవర్ మ్యాన్ అభ్యర్థుల అప్లికేషన్స్, ఆసక్తి గల జనరల్ మజ్దూర్(సర్ఫేస్) అభ్యర్థులను ఇల్లందు ఏరియా పోస్ట్ చేయడం కోసం వచ్చిన అప్లికేషన్స్ వంటి అంశాలపై ఏరియాల వారీగా సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిజిఎం(పర్సనల్) లు విలాస్ శ్రీనివాస్ పొద్దర్, వేంకటేశ్వర రావు, కే.అజయ్ కుమార్, వైవిఎల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు వి.అనిల్, కే.ప్రవీణ్, కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేధింపునకు భర్త కు జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - భార్యను అదనపు కట్నం కొరకు వేధింపునకుగురి చేసిన భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ కు చెందిన కాలం చైతన్యతో 2023లో రుద్రంపూర్ కు చెందిన కాలం సుధాకర్ రావు తో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నంగా లక్షన్నర రూపాయలు నగదు, అరతులం బంగారం, ఒక టూ వీలర్, ఆడబిడ్డ కట్నం రూ 25వేలు , కుటుంబానికి సరిపడా వస్తువులు ఇచ్చారు. ఒక నెల వరకు బాగానే ఉన్నారు. తర్వాత తన భర్త కలి విధాలుగా వేధించాడు.తన భర్త అత్త లక్ష్మీకాంతమ్మ తన ఆడబిడ్డ మారే పద్మల ప్రోత్సాహంతో వేధించేవాడు.తన కుటుంబ సభ్యులన్ని ఎవరిని కలువరించేవాడు కాదని, బాగా తాగి వచ్చి చంపుతానని బెదిరించేవాడు. తన తండ్రి 2011లో ఎస్సీ కంపెనీ నుండి రిటైర్యవగా రూ 5 లక్షల అదనపు కట్నం తెమ్మని డిమాండ్ చేశాడు. 2017 డిసెంబరు 28 న ఇంటి చుట్టూ తిప్పి కొట్టాడు.భార్యను, పిల్లల్ని చంపుతానని బెదిరించాడు అని పాల్వంచ టౌన్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్షీటు దాఖలు చేశాడు. కోర్టులో ఆరుగురి సాక్షులను విచారించిన అనంతరం కాలం సుధాకర్ రావు పై నేరము రుజువైన దని కోర్టు భావించి అతనికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ 5000 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. తన అత్త లక్ష్మీకాంతమ్మ తన ఆడబిడ్డ మోరే పద్మలపై నేరం రుజువు కానందున కేసును కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ తరపున ఏపీపీ ఎన్.లావణ్య నిర్వహించగా లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు పాల్వంచ పి.ఎస్. నుండి( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.బాబు సహకరించారు.



# సోషల్ వెల్ఫేర్ కార్యక్రమంలో పివికే గని



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సామాజిక సేవ దృక్పథంతో పి వి కే మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ ఆలోచనలతో మైన్ లోని అన్ని కార్మిక సంఘాల నాయకత్వంను ఒక్కటిగా చేసి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పివికె యాజమాన్యం తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం చుంచుపల్లి మండలంలోని రాంపురం ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సంబంధించి నోట్ బుక్స్ , పెన్నులు, ఆట పరికరాలు, ఆఫీస్ టేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో కొత్తగూడెం ఏరియా 5బి గనిలో పనిచేసి దిగిపోయిన కార్మికుడు గొట్టె చంద్రమౌళి (కోల్ కట్టర్) త్రీ ఇంక్లై ట్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అతనికి ప్రమాదవశాత్తు ఒక కాళు తీసివేయడం జరిగింది. సామాజిక సేవ దృక్పథంలో భాగంగా పివికె గని నాయకత్వ అతనికి మూడు చక్రాల సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి వారిపల్లి అజయ్, హుమాయిన్, ఎస్. నాగేశ్వరరావు (ఎ ఐ టి యు సి), చిలుక రాజయ్య, సకినాల సమ్మయ్య (ఐఎన్టీయూసీ), విజయగిరి శ్రీనివాస్ (సిఐటియు), వెంకటేశ్వర్లు (టిబిజికేఎస్), రంజాన్ మియా (స్కూల్ హెడ్ మాస్టర్), అరుణ (స్కూల్ టీచర్), నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హాస్పిటల్ లో సదుపాయాలు కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ లో డిజిటల్ ఎక్సరే ప్లాంట్ మిషన్, సి-ఏఆర్ఎం డిజిటల్ మిషన్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నీ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ కోరారు. శుక్రవారం హైదరాబాద్ బంజర హిల్స్ మినిస్టర్ కోటర్స్ లో రమేష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పాల్వంచలోని పలు సమస్యల పై వివరించి, ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు లేక ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థిక స్తోమత లేక బయట ప్రైవేట్ పరంగా ఎక్స్రేలు తీసుకోలేకపోతున్నారని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే డిజిటల్ ఎక్స్ రే ప్లాంట్ మిషన్ మరియు సి-ఏఆర్ఎం డిజిటల్ మిషన్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లాలో ఉన్న అధికారులతో మాట్లాడి అమలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ లో చేరికలు

**-బొగ్గు బ్లాక్‌ల వేలం పై రాజకీయం సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం**

**-చట్టబద్ధమైన బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొన్నాలి**

**-యువ కార్మికుల భవిష్యత్ తో ఆటలు వద్దు**

**- పి.మాధవ నాయక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం బీఎంఎస్ భవన్ లో కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్టు బోర్డు మెంబర్ పి. మాధవ నాయక్, ఎస్ సిఎంకేఎస్ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిధులుగా టి ఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు. సింగరేణిలో బిఎంఎస్ కార్మికుల పక్షాన నిలబడి చేయు పోరాటాలకు ఆకర్షితులైన వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయు ఉద్యోగులు కే .శివకుమార్, శ్రావణ్ కుమార్, రవి కుమార్, కే రాజేష్, గణపతి తదితరులు బిఎంఎస్ యూనియన్‌లో చేరడం జరిగినది. వీరిని మాధవ నాయక్ ,పవన్ కుమార్ బిఎంఎస్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగినది.అనంతరం మాధవ నాయక్ మాట్లాడుతూ





సింగరేణిలో బొగ్గు బ్లాక్ ల వేలం పై రాజకీయ స్వార్థం తో సింగరేణి సంస్థ మనుగడ కోసంపోరాటం చేస్తున్నట్లు నటిస్తూ దుష్ప్రచారంతో కార్మికులను గందరగోళం పరుస్తూ సంస్థ మనుగడ, కార్మికుల భవిష్యత్తు తో ఆటలు ఆడడం కాంగ్రెస్ మనుకోవాలన్నారు. సింగరేణి లో ప్రస్తుతం 39 బొగ్గు గనుల్లో మాత్రమే ఉత్పత్తి జరుగుతుందని, 900 మిలియన్ టనుల బొగ్గు నిలువలు ఉన్నవని, కొత్త గనుల కేటాయింపులు చేసుకోలేకపోతే 10 సంవత్సరాల తరువాత సింగరేణి మనుగడ ఉండదన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యజమాన్యం వేలంలో పాల్గొన్ని బొగ్గు గనుల సాదించించుకోవాలన్నారు.వేలం లేకుండా నామినషన్ తో గనులు కేటాయింపు చేసుకున్నా 14 శాతం రాయల్టీ టాక్స్ అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. కోయగూడెం ఓసీ -3 కేవలం 4.5 శాతానికి వేలంలో ఆర్.ఓ ప్రైవేట్ కంపనీ పొందినది. జేవిఆర్ ఓసీ-3, 7.8 శాతానికి అవంతిక ప్రైవేట్ కంపనీ వేలంలో పొందినదన్నారు. కావున సింగరేణి వేలంలో పాల్గొన్నాకపోతే సింగరేణి సంస్థ మనుగడ ఉండదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ పెద్దలు జి.వెంకట రెడ్డి, యం శ్రీనివాస్, కార్పొరేట్ కార్యదర్శి ఊట్ల గణేష్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, కార్యదర్శి వి.నాగ ప్రసాద్, హెడ్ ఆఫీస్ ఇంచార్జీ బి. రాంసింగ్, నాయకులు ఐ నాగేశ్వరరావు, డి.నిర్మల ఎం.మోహన్ రావు,బి. తారచందు, ఏ ఠాకూర్, సాంబ మూర్తి, వినయ్, వడ్డీకాసులు, చంద్రశేఖర్, జాన్ బాబు, బి. రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగిని శైలజ సేవలు ప్రశంసనీయం

**-ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కంచర్ల శైలజ సేవలు ప్రశంసనీయమని కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఎండి రజాక్ ప్రశంసించారు. శుక్రవారం జిఎం కార్యాలయం లో జరిగిన పదవీ విరమణ సన్మాన సభలో అన్ని కార్మిక సంఘాల నాయకులు శాలువా పుష్పగుచ్చం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగినిగా తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తూనే సామాజిక కార్యక్రమాలలో తమ వంతు సహకారాన్ని అందించారని, వృద్ధాశ్రమాలకు గొత్తి కోయిల గ్రామాలకు ఆమె ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. సహోద్యోగులతో సత్స సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా కుల మతాలకతీతంగా అందరిని కుటుంబ సభ్యురాలిగా అందరినీ ఆమె ఆదరించారన్నారు. ఆమె విశ్రాంతి జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, ఏఐటీయూసీ నాయకులు ఏ సురేందర్, సిఐటియు నాయకులు వి వెంకటరత్నం, ఐఎఫ్ టియు నాయకులు నా సర్ పాషా, బోళ్ళ కుమారస్వామి, సంతోష్ చరణ్, ఏ రాజశేఖర్, ఎం నరసింహారావు, ఎస్ శరత్, తదితరులు పాల్గొన్నారు.





# రక్త హీనత పై అప్రమత్తంగా ఉండాలి.

**- తాసిల్దార్ కృష్ణ**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండలం పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో "నేషనల్ సీకిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వ్యాది పై గ్రామస్తులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మండల తహసిల్దార్ పి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ "రక్త హినతపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సికిల్ సెల్ వ్యాధి అనేది హిమో గ్లోబిన్ ప్రభావితం చేసే రుగ్మతల సమూహాము, హిమోగ్లోబిన్ శరీరంలో వివిధ రకాల కణాలకు ఆక్సిజన్ అందించిడం లో బాధ్యత వహించిస్తుందని వివరించారు. విద్యర్థులు తప్పకుండా బలవర్ధకమైన ఆహారంతో పాటుగా రాగి జావా వంటి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.తొలుత గ్రామస్తులు, విద్యర్థులు, గ్రామ పంచాయితి సిబ్బంది అందరితో నగరంలో అవగాహన ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఎంపీ ఓ గుంటి సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి కె.సంజీవరెడ్డి గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి, గ్రామ పంచాయితి సిబ్బంది, మెడికల్ ,సఖీ సెంటర్ డాక్టర్ ఎస్ డి హెచ్ పద్మకుమార్, ఏఎన్ఎం వినోద భాయ్ భాగ్యలక్ష్మి ,ఆశాలు, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ వల్లనే సీతారామ కల సాకారం

**-సీతారామ సక్సెస్ పట్ల నామ నాగేశ్వరరావు హర్షం, - రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్**




**ఖమ్మం, జూన్ 28 : సూర్య మేజర్ న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవిరళ కృషి, భగీరథ అద్భుత ప్రయత్నంతో సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమై, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల జల సంకల్పం నెరవేరిందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలు సస్యశ్యామలమై, అన్నదాతల కలలు సాకారం అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఘనత కేసీఆర్దేనని పేర్కొన్నారు. కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ప్రతిష్టాత్మకంగా తీసికొని ఈ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి, కరవును పారదోలే కల్పతరవుగా ప్రాజెక్టును పూర్తి చేశారని చెప్పారు. ఈ మొదటి దశ పంపు హౌస్ ద్వారా గోదావరి జలాలు ఊరూరా పరుగులిడి, లక్షలాది ఎకరాలకు చేరతాయని అన్నారు. కేసీఆర్ ఉక్కు సంకల్పం వల్లనే ఈ ప్రాజెక్టు కల సాకారమైందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ను జిల్లా రైతాంగానికి అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే దాదాపు పనులన్నీ పూర్తి అయ్యాయని చెప్పారు . ఈ విజయంలో భాగస్వాములైన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బందిని కూడా అభినందిస్తున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

**-దుకాణదారులకు హెచ్చరిక**
**-ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్**







**కల్లూరు,సూర్య మేజర్ న్యూస్( జూన్ 28 ):**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దుకాణదారులు రోడ్లపై నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించి చెత్తను రోడ్లమీద వేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ్య ఎక్కువగా ఉంటుందని ,ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే 2018 యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చి జరిమానా విధించి కఠిన మైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి దుకాణదారుడు జాగ్రత్త వహించి చెత్తను తమ దగ్గర భద్రపరుచుకొని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు ఆ చెత్తను అందించాలని వారు తెలిపారు. ఈ ఆదేశాలను నిర్లక్ష్యం చేసి ఎవరైనా రోడ్లపై చెత్త వేసినట్లయితే వారి షాపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ నిబంధనలు పాటిస్తూ గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. గతంలో పనిచేసిన ఎంపీడీవోలు పట్టించుకోపోవడం చేత రోడ్లపై దుకాణదారులు ఇష్టానుసారంగా చెత్త వేయడంతో రోడ్లంతా అయ్యి అపరిశుభ్రతను తలపించేది. వర్షాకాలంలో వర్షాలకు గాలికి ఇబ్బందికరంగా మారేవి. అట్టి పరిస్థితులను గమనించిన అధికారులు మేజర్ గ్రామపంచాయతీలో సిబ్బంది తక్కువగా ఉండి పని భారం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతిచోట పారిశుద్ధ్య పనులు ఉండగా మెయిన్ రోడ్ లో ఎక్కువ మంది సిబ్బంది పనిచేయటం వలన ఇబ్బందికర పరిస్థితులు తలెత్తేది. ఆ వార్డులో ఉన్న ప్రజలు పారిశుద్ధంపై అనేకసార్లు గ్రామపంచాయతీలో ఫిర్యాదులు చేయడంతో అధికారులకు నోటీసులు ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లో చెత్త బయట పారేయరాదని మీ వద్ద ఉంచుకొని గ్రామపంచాయతీ బండ్లు వచ్చినప్పుడు ఇవ్వాలని నోటీసులో పేర్కొ న్నారు .ఎవరైనా నిబంధనలు అతిక్రమించి రోడ్డు మీద చెత్త వేస్తే జరీ మాన విధించి చర్యలు చేపట్టిన సంఘటనలు జరిగాయి. అదేవిధంగా ప్రస్తుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి పెట్టి మెయిన్ రోడ్డుపై చెత్త వేయకుండా చర్యలు చర్యలు తీసుకోవడం వలన వేరే వార్డుల్లో పని చేయడానికి పారిశుద్ధ్య పనులు వేగవంతంగా జరగడానికి అవకాశం ఉంటుందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడానికి అవకాశం ఉంటుందనీ వారు అభిప్రాయపడ్డారు. కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలిచ్చి మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచే పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఉత్తమంగా సీటు సాధించిన పోలంపల్లి విద్యార్థి....

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**


సింగరేణి(జూన్28)కారేపల్లి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి జబ్బ వినిలా బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో సీట్లు సాధించారని ఆ పాఠశాల హెచ్ఎం అజ్మీర వీరునాయక్ తెలిపారు. గురువారం బెస్ట్ అవైలబుల్ స్కూల్ అయిన బేబీమూన్ స్కూల్ ఖమ్మంలో సీటు సాధించిన జబ్బ వినిలా ను పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం అభినందించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మరో మరో విద్యార్థి గురుకులంలో సీటు సాధించందన్నారు. ప్రతి ఏడాది పోలంపల్లి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చపుతూ వివిధ పాఠశాలలో సీట్లుసాధిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు కామల్ల సుందర్



తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- పాఠశాల విద్యార్థులకు బ్యాగులు విద్యాభ్యాస పరికరాలు పంపిణి**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పాఠశాలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తం ఫలితాలు సాధించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలిపారు శుక్రవారం ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు స్వర్గీయ తాతా నిఖిల్ చౌదరి జయంతి సందర్భంగా మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు విద్యాభ్యాస పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ నిఖిల్ చౌదరి తల్లిదండ్రులు విశ్వేశ్వరరావు నాగమణి కుటుంబ సభ్యులు తాతకిష్టమయ్య కమలమ్మ మనీషా రవీందర్ పిండిప్రోలు ఎంపిటిసి వెంకటేశ్వర్ లు ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమారాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు

# విద్యా బోధనపై ఆరా..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

పిల్లలకు విద్యాబోధన ఎలా చేస్తున్నారు పలు అంశాలపై అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి రవికుమార్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆయన తనిఖీచేశారు. పిల్లల హాజరు శాతం,విద్యాబోధన,డ్రస్ కోడ్ పై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులనుతను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో పిల్లలను అభినందించారు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుడు ఖరీ%శీ% నకు పలు సూచనలు చేశారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

**-ఖాళీ బిందెలతో మహిళలు నిరసన**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తాగునీటి కోసం గ్రామస్తులు రోడ్డెక్కారు. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై రాస్తారాకో నిర్వహించారు. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామంలో ఇటీవల తాగునీటి సరఫరా అస్థవ్యస్తంగా మారిందని, అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతూ రాస్తారాకో నిర్వహించారు. దీంతో ఖమ్మం-కోదాడ రహదారి కి ఇరువైపులా రాకపోకలు భారీగా స్థంభించిపోయాయి. మిషన భగీరథ నీటి సరఫరా అస్థవ్యస్థంగా మారిందని తాము ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. అధికారుల అసమర్థత వలన తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న నేలకొండపలి ఎస్సై తోట నాగరాజు ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. సంబంధిత అధికారులతో మాట్లాడీ సమస్యను పరిష్కరించుకుందామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ఫలించిన పసిబాలుడి ప్రయత్నం.. కుటుంబాన్ని కాపాడిన కొడుకు..

**సూర్య మేజర్ న్యూస్**



ఏడేళ్ల వయస్సులోనే గుండె నిబ్బరం.. తన వారందరూ అపస్మారక స్థితిలో ఉండగా సమయ స్ఫూర్తితో వ్యవహరించిన బాలుడు. బళ్లారిలో ఒక ఫంక్షన్ హాజరై తిరిగి గుంటూరుకు కారులో బయలు దేరారు.నగరంలో నివాసముండే గంగాధర శర్మ కుటుంబం ప్రయాణిస్తున్న కారు వినుకొండ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గంగాధర శర్మతో పాటు ఆయన భార్య యశోద, డ్రైవర్ నిర్మలకుమార్ అక్కడికక్కడే చనిపోయారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న గంగాధర శర్మ కొడుకు హెచ్ఎస్ వై శర్మ ఆయన భార్య నాగసంధ్య వారి కుమార్తెకు గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అయితే వీరితో పాటే కారులో ప్రయాణిస్తున్న శర్మ కుమారుడు కార్తీక్?కి స్వల్ప గాయాలు అయ్యాయి. కార్తీక్ వయస్సు ఏడేళ్లు. ప్రమాదం జరిగినప్పుడు తెల్లవారుజామున నాలుగైంది. వేగంగా వస్తున్న కారు వినుకొండ దాటిన తర్వాత డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా మరో ముగ్గురు అపస్మారక స్థితిలోకి వెళ్ళారు. చుట్టు పక్కల అంతా చీకటిగా ఉంది. ఆ సమయంలో కార్తీక్ గుండె నిబ్బరం కోల్పోలేదు. సమయస్ఫూర్తితో వ్యవహరించి వాళ్ల నాన్న ఫోన్ తీసుకొని వెంటనే వాళ్ల అత్తకు ఫోన్ చేశాడు. ఫోన్ చేసి తమ కారు ప్రమాదానికి గురైనట్లు చెప్పాడు. వెంటనే తేరుకున్న కార్తీక్ అత్త పోలీసులకు సమాచారం అందించి. వెంటనే సంఘటనా స్థలానికి అంబులెన్స్ వచ్చేలా చేశారు. సమయానికి ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న హెచ్ ఎస్ వై శర్మ ఆయన భార్య, కుమార్తెను వెంటనే నర్సరావుపేటలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉంది. గాయాల నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. ఇంత పెద్ద ప్రమాదంలోనూ భయపడకుండా ఫోన్ చేసి బంధువులకు సమాచారం ఇచ్చి తన వారిని కాపాడుకున్న కార్తీక్ ధైర్యాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు.

## హనుమకొండలో రోడ్డుపై స్కూల్ బస్ బోల్తా.. సమయస్ఫూర్తితో తప్పించుకున్న విద్యార్థులు!



**మియాపూర్-సూర్య మేజర్ న్యూస్**

హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై యూ టర్న్ తీసుకుంటున్న స్కూల్ బస్సును వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది.దీంతో అదుపుతప్పిన బస్సు రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సు రోడ్డుకు అడ్డుగా పడిపోయింది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. గురువారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకెళ్తే..హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో గురువారం సాయంత్రం ఏకశిలా పాఠశాలకు చెందిన స్కూలు బస్సు పిల్లలతో వెళ్తుంది. స్కూల్ సమయం ముగియడంతో పిల్లలను దించడానికి వెళ్తుంది. ఈ క్రమంలో కమలాపూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై యూటర్న్ తీసుకుంటుంది. ఇంతలో అనుకోని రీతిలో అటుగా ఓ కారు వేగంగా దూసుకొచ్చింది. బస్సు వెనుకనుంచి వేగంగా దూసుకొచ్చిన కారు దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి వెంటనే బస్సు ముందు వైపు ఉన్న అద్దాలు పగలగొట్టేందుక ప్రయత్నించాడు. ఇంతలో బస్సు కిటికీల్లోంచి దూకిన ఇద్దరు విద్యార్థులు అతనికి సహాయం చేయడంతో అద్దం పగిలింది. దీంతో ముందు అద్దం తొలగించి.. బస్సులో ఉన్న మిగతా విద్యార్థులు ఒక్కొక్కరికిగా బయటకు వచ్చారు.ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు స్వల్ప గాయాలయ్యాయి. మిగిలినవారంతా క్షేమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు బస్సును ఢీకొట్టిన కారులోని ప్రయాణికులు ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాద సమయంలో రోడ్డుకి సమీపంలో ఉన్న ఓ షాప్‌లోని సీసీటీవీ కెమెరాలో ప్రమాద దృశ్యాలు రికార్డయ్యాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడయో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నాణ్యత కలిగిన భోజనాలను అందించండి

**-ప్రవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించాలి**

**-జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనాలను అందించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. మండలం లోని చెరువుమాధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శుక్రవారం సందర్శించారు.తొలుత పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థులను, ఏజెన్సీ నిర్వహకులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యం ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రవేట్ కు దీటుగా ఫలితాలను సాధించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం లో మెనూ తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు ఎంపీడీవో ఎం ఎర్రయ్య, ఎంఈఓ.బి.రాములు, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, టిఆర్ఎస్ నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు,మరికంటి వేణుబాబు, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## రేగూరి హనుమంతరావు వాసవి కుమార్తె స్నేహిత జన్మదిన సందర్భంగా

**-చిల్డ్రన్ ఎయిడ్ స్కూల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన**

**-తల్లిదండ్రులు...కుమార్తె రేగూరి స్నేహిత, -ఎం ఫార్మసీ విద్యార్థిని రేగూరి స్నేహిత**

**- పిల్లలు వృద్దులు వికలాంగుల ఆహారం అందించడం ఆనందంగా ఉంది**









**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కోరట్ల గూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి - హనుమంతరావు కూతురు రేగూరి స్నేహిత (యం ఫార్మసీ హైదరాబాద్ స్టూడెంట్)జన్మదిన సందర్భంగా సికింద్రాబాద్ లోని చిల్డ్రన్ ఎయిడ్ స్కూల్లో పిల్లలకు అన్నదాన కార్యక్రమం రేగూరి స్నేహిత జన్మదిన సందర్భంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత మాట్లాడుతూ స్నేహితులతో కలిసి రెస్టారెంట్లో జన్మదిన వేడుక చేసుకొనుటకంటే వృద్ధులు వికలాంగులకు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయ సహకారాలు అందించడం మంచిదని అన్నారు. చిల్డ్రన్ ఎయిడ్ స్కూల్లో పిల్లలకు,వృద్ధులు, వికలాంగులకు భోజన ఏర్పాటు చేయటం ఆనందం కలిగించిందని అన్నారు.ఈలాంటి వారి మధ్యలో జన్మదిన వేడుక జరుపుకోవడం ఆనందాన్ని కలిగించిందని వెల్లడించారు. ఇలాంటి వారికి సాయం సహకారాలు అందించేందుకు చేయగలిగిన విద్యార్థిని విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. తల్లిదండ్రుల ప్రేరణతో ఇలాంటి కార్యక్రమం చేయడం సంతోషం కలిగించిందని అన్నారు.

## అంత కష్టం ఏమొచ్చింది అమ్మా..! పిల్లలకు విషం ఇచ్చి ఉరేసుకున్న తల్లి

**సూర్య మేజర్ న్యూస్**



శంషాబాద్‌లో విషాదం నెలకొంది. ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి తాను ఆత్మహత్య చేసుకుందో తల్లి. కర్నాటక బీదర్ నుంచి వచ్చిన కుటుంబం శంషాబాద్ అర్బీనగర్‌లో అద్దెకు ఉంటోంది.భర్త కొరియర్ ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ%ొ% ఉదయం భర్త వచ్చి చూ సేసరికి ఫ్యాన్‌కి ఉరివేసుకుని కనిపించింది.ఇద్దరు పిల్లలతో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో నగరంలోని నిలోఫర్ హస్పటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే అత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిఉంది. కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవంటున్నారు కుటుంబ సభ్యులు .అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు.